# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 09 జులై 2024 , పేజీలు 08


## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల ప్రతినిధి,జులై08, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం హన్మంతుపల్లె గ్రామానికి చెందిన సంకోజి శంకరయ్య తనకు చందారం శివారులో భూమి ఉందని, కొంత భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం హన్మంతుపల్లె గ్రామ రైతులు తాము తమ వ్యవసాయ



భూములలోకి వెళ్ళేందుకు ఉన్న దారి పిచ్చిచెట్లతో నిండి ఇబ్బందికరంగా ఉందని, చెట్లను తొలగించి దారిని చదును చేసి ఆ దారిలోని ఒర్రెపై నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

మిగితా..2లో

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



### గిరిజన ప్రాంత

## గర్భిణీ స్త్రీలకు తప్పని తిప్పలు

### - అంబులెన్స్ లేక ఐదు కి.మి వరకు ఏడు నెలల గర్భిణీ స్త్రీలు కాలినడకన ప్రయాణం

**ఇంద్రవెల్లి,జులై08,సూర్య మేజర్ న్యూస్**

దేశం దినదినాభివృద్ధి చెందుతున్న మరుముల గిరిజన ప్రాంతాల్లో పరిస్థితులు మాత్రం మారడం లేదు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు, గర్భిణీ స్త్రీల పరిస్థితి మాత్రం ఇంకా దారుణం. తాజాగా అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో కాలినడకన దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు



7నేలల గర్భిణీ స్త్రీలు నడిచి వెళ్ళిన ఘటన డొంగర్ గావ్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని డొంగర్ గావ్, భీంజీ తండా,శివగూడ గ్రామాల గర్భిణీ స్త్రీలను వాల్గొండ సబ్ సెంటర్లో వైద్య పరీక్షల నిమిత్తం గర్భిణీ స్త్రీలను రావాలని రెండు రోజుల క్రితం వైద్య అధికారులు సూచించగా వారి సూచనలు మేరకు సోమవారం మూడు గ్రామల నుండి పది మంది గర్భిణీ స్త్రీలు యాత్మ బాయి,సింధు,సీత,లక్ష్మి, తదితరులు కలసి వెళ్లవలసిన క్రమంలో అంబులెన్స్ కి ఫోన్ చేసినా ఆయన అందుబాటులో లేకపోవడంతో కాలినడకన దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గర్భిణీ స్త్రీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను వేడుకొన్నారు.

## మావోయిస్టు నేత అరెస్ట్




**రామకృష్ణాపూర్, జులై 08, సూర్య మేజర్ న్యూస్**

మావోయిస్టు నేత మహమ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ అరెస్ట్ అయిన సంఘటన సోమవారం రాష్ట్రంలో, జిల్లాలోసంచలన రేపింది. పోలీస్ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గత రెండు నెలల నుండి మావోయిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశం, సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునర్నిర్మాణం కొరకు మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు ఏరియాలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని, దీనిపై పూర్తి విచారణ కొరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్రమంలో కొందరు వ్యక్తులు సికాస పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాలో సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్లు వారి సిబ్బందితో రామకృష్ణాపూర్, మందమర్రి ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయమని ఉన్నత పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ లు సోమవారం ఆర్కే 1ఏ గని ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, నల్లటి బ్యాగ్ భుజానికి వేసుకున్న వ్యక్తి కనిపించాడని, అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా, అతడు అక్కడి నుండి పారిపోతుండగా, అతన్ని ఆపి, పట్టుకొని, అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీచేయగా, బ్యాగులో మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్లు, వాల్ పోస్టర్లు, కరపత్రాలు కనిపించాయని పోలీస్ అధికారులు తెలిపారు.

మిగితా 7లో

### ప్రజా సమస్యల పరిష్కారంలో

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జులై 8, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.

మిగితా 5లో

సూర్య

మంగళవారం 09 జులై 2024

### ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మొదటి పేజీ తరువాయి...**

భీమారం మండలం పోతనపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చిన్నమల్లయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి ఆన్లైన్లో ఇతరుల పేరిట పట్టా చూపుతుందని, ఈ విషయంలో విచారణ జరిపి తన పేరిట తిరిగి పట్టా మార్పు చేసి ఇవ్వగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని



హమాలివాడకు చెందిన ఉప్పరి సాగర్ హమాలివాడ నుండి తిలక్నగర్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల కారణంగా తాము తీవ్రంగా నష్టపోతున్నామని, మురుగు కాలువలు లేక, త్రాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ పనుల విషయంలో సమగ్ర విచారణ జరుపాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద గ్రామానికి చెందిన ముత్తె అపర్ణ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ధరణిలో చూపించడం లేదని, ఇట్టి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన ఏనుగు భూపతిరెడ్డి తన దరఖాస్తులో ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపు గురైన వారి మేజర్ సన్ను వారికి అందించే పరిహారం తన కుమారుడు, మానసిక దివ్యాంగుడు అయిన శ్రావణ్ కుమార్కు ఇప్పించాలని కోరారు. కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొర్రె రాజయ్య తమకు వారసత్వంగా వస్తున్న భూమి పట్టా, భూయాజమన్య పత్రంలో తక్కువ విస్తీర్ణం చూపుతుందని, ఈ పొరపాటును సవరించి తనకు గల భూమి విస్తీర్ణం నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 54 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**గుడిహత్నూర్,జూలై 08, మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా రాజశేఖర్ రెడ్డి జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పార్టీ మండల కన్వీనర్ కరుణాకర్ మాట్లాడుతూ వారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేశారు, ప్రజలకు 108 104, ఇందిరమ్మ ఇల్లు, ఇలాంటి ఎన్నో పథకాలను ప్రజలకు అందించారని కొనియాడార ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అరిఫ్ ఖాన్, ఎక్స్ ఏఎం సి డైరెక్టర్ ఆడే సునీల్ కుమార్, నరేష్, రామారావు పటేల్ యశ్వంత్ రావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.




### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూలై సూర్య మేజర్ న్యూస్**

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం



జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వరరావు, కాసబోయిన సురేష్ లతో కలిసి అర్జీ దారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం గౌరీ గ్రామానికి చెందిన జాదవ్ సావిత్రిబాయి తన భర్త పేరిట గల అటవీ హక్కు పత్రాన్ని ఆయన మరణించినందున తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన రాజ బోయిన రాజన్న తన పేరిట గల భూమిని ఆన్ లైన్లో నమోదు చేసి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం దుర్గా నగర్ గ్రామం నం.10 కు చెందిన సుమిత్ర సర్కార్ ఉపాధి కొరకు చౌక ధరల దుకాణం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన చాపిడి సోంబాయి తన పేరిట గ్రామ శివారులో పట్టాభూమి ఉందని,గ్రామానికి చెందిన కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ (కొమ్ముగూడ) గ్రామానికి చెందిన గడ్డం మంజుల చేపల పెంపకం కొరకు అన్ని అర్హతలు ఉన్నాయని, మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం గెర్రే గ్రామానికి చెందిన దుగుట నానయ్య తన పేరిట గల పట్ట భూమిలో కొందరు అక్రమంగా ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటామని బెదిరిస్తున్నారని,ఈ విషయమై తనకు రక్షణ కల్పిస్తూ న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన గొగర్ల రాజమ్మ తన పట్టా భూమిలో నుండి రహదారి వరకు భూమి ఇవ్వాలని కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన మచ్చ రాజేశ్వరి తాను ఎం.పి.హెచ్.ఓ.శిక్షణ పూర్తి చేశానని, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

**బెజ్జూర్,జూలై 08, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలం కుష్ణపల్లి గ్రామానికి చెందిన నికాడి శ్రీనివాస్ ఎద్దు ఆదివారం రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సాయంత్రం ఇంటికి వచ్చిన ఎద్దును ఇంటి దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం వద్ద కట్టేసి ఉంచడంతో విద్యుత్ షాక్ కు గురై ఎద్దు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. వ్యవసాయం పనుల సమయంలో తన కాడెద్దు మృతి చెందడంతో వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని తనకు ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



# గుండాలు,భూకబ్జాదారులను పెంచిపోషించింది

## మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు కాదా?

### -మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ

**మంచిర్యాల టౌన్, జులై 8,సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం లో నిర్వహించిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ ప్రజాప్రతినిధి గా పనికిరావంటు ప్రజలు ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంట్లో కూర్చోపెట్టినా నడిపెల్లి దివాకర్ రావుకు జ్ఞానోదయం కావడం లేదని తీవ్రంగా విమర్శించారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవుపలికారు.ఆకాశరమన్న పేరుతో ఎమ్మెల్యే పై నిందారోపణలు చేస్తూ మెయిన్ రోడ్ లో పంచిపెట్టడం దివాకర్ రావు ఆయన తనయుడు విజిత్ రావు హస్తం ఉందన్నారు. లేఖలపై పోలీసు లు విచారణ జరుపుతున్నారని ఆకాశరామన్న దొరుకుతాడని వారు చెప్పారు.గుండాలు, భూకబ్జాదారులను పెంచిపోషించింది ఆ ఇద్దరు నేతలు కాదా అని ప్రశ్నించారు. భూకబ్జా కేసులో వారి అనుచరుడు తాజాగా అరెస్టు అయ్యాడని గుర్తు చేశారు.గోదావరి ఒడ్డున మాతా శిశు ఆసుపత్రి ఆసుపత్రి నిర్మించి కోట్ల రూపాయల ప్రజాధనం దుబారా చేయడమే కాకుండా రోగులకు ఉపయోగం లేకుండా చేసిన ఘనత దివాకర్ రావుది కాదని వారు నిలదీశారు.ఐబి స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం కు ఎమ్మెల్యే చర్యలు తీసుకోగా దివాకర్ రావు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.20 యేండ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన దివాకర్ రావు మంచిర్యాలలో ఏ మేరకు అభివృద్ధి చేశారో నిరూపించాలని వారు సవాలు చేశారు. ఎమ్మెల్యే అయినా కొద్ది రోజుల్లోనే ప్రేమ్ సాగర్ రావు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు జీవోలు తీసుకురానున్నారని వారు తెలిపారు.ప్రేమ్ సాగర్ రావు వ్యాపారం చేసుకుంటూ మంచిర్యాలలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని దివాకర్ రావు మాదిరిగా ఎన్నికల స్టెంట్ లో భాగంగా ట్రస్టు ఏర్పాటు చేయలేదని అన్నారు. ఎన్నికలో ఒడిపోగానే ట్రస్టు జెండా ఎత్తివేశారని విమర్శించారు.ప్రేమసాగర్ రావుపై నిందారోపణలు చేస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు.



## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన జిఎం సంజీవరెడ్డి



**శ్రీరాంపూర్, జులై 8, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ సివిల్ ఆఫీస్ కార్యాలయంలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను సోమవారం రోజున శ్రీరాంపూర్ ఏరియా జిఎం బి సంజీవరెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో



మూడవ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,దీనిని ఉద్యోగులు ఉపయోగించుకోవాలని, సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి తో పాటు సంస్థలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఆరోగ్య పరిరక్షణలో తమ వంతు కృషి చేస్తుందని తెలియజేశారు. అలాగే సంస్థ అందిస్తున్న మౌలిక సదుపాయాలను వినియోగించుకోవాలని అలాగే వారి యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం ఏవీ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ పిఓ కాంతారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

**ముధోల్, జులై08 ,సూర్య మేజర్ న్యూస్**
ముధోల్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేశారని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇందులో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, సీనియర్ నాయకులు కిషన్ పటేల్, అజీజ్, అనిస్ ఉద్దీన్, దిగంబర్, నాగేష్, విజయ్, ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్య మిత్ర గోపి తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి లంబడి తండా గ్రామంలో
## ఉచిత నేత్ర పరీక్ష శిబిరం




**బెల్లంపల్లి, జూలై 8, సూర్య మేజర్ న్యూస్:**
లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి మరియు మేము సైతం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండలంలోని లంబడి తండా గ్రామంలో నేత్ర వైద్య నిపుణులు కే.అంజయ్య సహకారంతో ఉచిత పరీక్ష నేత్ర శిబిరం మరియు జనని ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ జై.పూజిత సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి 120కు పైగా ప్రజలు రావడం జరిగింది. కంటి పరీక్షలు చూపించుకున్న వారిలో 22 మందికి కంటి ఆపరేషన్లు బెల్లంపల్లి లయన్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థపకులు, ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, అధ్యక్షుడు బోగ్ సత్యం, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ, సెక్రెటరీ పైడాకుల రాజన్న , ట్రెజరర్ డి.ఆదర్శ్ వర్ధన్ రాజు, జోన్ చైర్ పర్సన్ కుడికాల పాపయ్య, పాస్ట్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ దీగొండ రాజలింగం, లయన్స్ క్లబ్ వివిధ హోదాలో ఉన్న లయన్ సభ్యులు ఎర్ర సువర్ణ , గ్రామ పెద్దలు అజిమేర శ్రీనివాస్, కనవెని రాజెశం, లక్ష్మన్, జనని హాస్పిటల్ సిబ్బంది కొమురవెల్లి సంతోష్, అరుణ్, సాయి, శ్రీజ, యాస్మీన్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత నస్పూర్

**నస్పూర్, జూలై 08, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో మంచిర్యాల జిల్లా నుండి మొత్తం 12 జట్లు పాల్గొనగా నస్పూర్– బెల్లంపల్లి జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. సోమవారం శ్రీరాంపూర్ లోని కృష్ణ కాలనీ శాంతి స్టేడియంలో ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ పోరు జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నస్పూర్ నస్పూర్ జట్టు నిర్ణీత ఓవర్లలో 92 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన బెల్లంపల్లి జట్టు 64 పరుగులు చేసి అలౌట్ అయింది. విన్నర్స్ గా నిలిచిన నస్పూర్ జట్టులో చిన్న సుధాకర్ చక్కటి ప్రతిభ కనబరిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కైవసం చేసుకున్నాడు. విన్నర్స్, రన్నర్స్ జట్లకు మంచిర్యాల జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్ మాట్లాడుతూ క్రీడలు మానసికొల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మానసిక ఒత్తిడిని జయించడానికి ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో అందరూ క్రీడాస్ఫూర్తితో ఆటలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్, కోశాధికారి శ్రీపతి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకయ్య గౌడ్, ఆర్గనైజర్స్ ముక్కెర శ్రీను, చిన్న సుధాకర్, నూనె సురేష్, సాంబారు రాము, లడ్డ సాయి, మేరుగు భానుప్రకాష్, అభిలాశ్ రెడ్డి, జిల్లాలోని పలు మండలాలకు చెందిన అసోసియేషన్ అధ్యక్షులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



### నూతన యంత్రాల వినియోగంతో
## ఉత్పత్తి ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుంది



**శ్రీరాంపూర్, జులై 8, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఆర్కే 5 గనిలో సోమవారం నూతన 2 ఎస్ డి ఎల్ యంత్రాలను ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన యంత్రాల వినియోగంతో ఎప్పటికైనా ఉత్పత్తి ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని, వీటి ద్వారా నిర్దేశిత లక్ష్యాలు



సాధించడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా సుమారు 50 లక్షల రూపాయలతో ఒక్కో ఎస్ డి ఎల్ యంత్రము కొనుగోలు చేయడం జరిగిందని, వీటి ద్వారా సాధ్యమైనంత ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేస్తూ సమస్త లాభాల బాట వేయడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియాలో మరికొన్ని నూతన యంత్రాలను త్వరలో తీసుకురావడం జరుగుతుందని, శ్రీరాంపూర్ ఏరియాకి ఆర్కే 6, సిక్స్ గ్రూపు గనులు అత్యంత ముఖ్యమైనవని, గత కొన్ని సంవత్సరాలుగా వారి యొక్క నిర్దేశిత లక్ష్యాలు సాధించడం అభినందించాల్సిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొమరయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం ఏవి రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష అనుభూతి కలిగేలా విద్యాబోధన

**ముధోల్, జులై 08 ,సూర్య మేజర్ న్యూస్**
ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 10.వ తరగతి విద్యార్థులు సాంఘిక శాస్త్రం మొదటి పాఠ్యాశం భారతదేశ భౌగోళిక స్వరూపాలు అనే పాఠ్యాంశం పూర్తిగా అర్థం చేయించడానికి విషయాచార్యులు సారథి రాజు విద్యార్థులకు నేలపై భారతదేశ నమూనా గీసి దానిలో భౌగోళిక స్వరూపాలు గుర్తించుట అనే ప్రాజెక్టు ఇచ్చారు. ఆచార్యుని ప్రోత్సాహంతో విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ప్రాజెక్టులు చేశారు. విద్యార్థులు చేసిన ఈ ప్రాజెక్టులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రాజెక్టు చేయడం వల్ల భారతదేశ భౌగోళిక స్వరూపాలను కులంకుషంగా తెలుసుకోగలిగామని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



సూర్య

మంగళవారం 09 జులై 2024

## ఇంటింటా ఇన్నోవేటర్ ద్వారా
# నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూలై సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్-2024 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలనుండి ప్రజా ఉపయోగకరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల



అధికారులు లోకేశ్వరరావు, కాసబోయిన సురేష్ లతో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడం జరుగుతుందని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులు రూపొందించిన అన్ని వర్గాల ఆవిష్కర్తల నుండి ఆవిష్కరణలను స్వీకరించడం జరుగుతుందని, గొప్ప ఆవిష్కరణలను ఎంపిక చేసి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంబంధిత ఆవిష్కర్తలకు అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు ఒకరు చొప్పున యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమించి ఇన్నోవేషన్ మిత్రాలుగా, 3 నెలల కాలానికి సమన్వయకర్తలుగా పనిచేసి జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు, గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమై మారుమూల గ్రామాలకు కూడా ఆవిష్కరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నూతన ఆవిష్కరణలను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ఆవిష్కర్తలు దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 పంపించవచ్చుని, దరఖాస్తులు ఆవిష్కర్త పేరు, వయసు, ఫోటో, వృత్తి, చిరునామా, ఆవిష్కరణ పేరు, 100 పదాలతో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ సంబంధిత హై రిజల్యూషన్ కలిగిన 4 ఫోటోలు, ఆవిష్కరణ విధులను ప్రదర్శించే 2 వీడియోలు ఆగస్టు 3 తేదీలోగా పంపించాలని తెలిపారు.

## పోడు రైతులపై వేధింపులు ఆపాలి

**చెన్నూర్,జూలై 08,సూర్య మేజర్ న్యూస్**

కోటపల్లి మండలంలోని సుమారు 16 గ్రామాల పోడు రైతులను అటవీ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని, తక్షణం



వేధింపులు ఆపేసి రైతులు వ్యవసాయం చేసుకోవడానికి సహకరించాలని బిజెపి కోటపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో చెన్నూరు డీఎఫ్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్ బిజెపి, కోటపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మంత్రి రామయ్య, కోటపల్లి మండలం మాజీ ఎంపీపీ మంత్రి సురేఖ, చెన్నూరు పట్టణ బిజెపి అధ్యక్షులు జాడి తిరుపతి, కౌన్సిలర్ గర్రెపల్లి వెంకట నరసయ్య కోటపల్లి మండల బిజెపి నాయకులు పోడు రైతులు పాల్గొన్నారు.

## విదేశీ ఉన్నత విద్య అభ్యసించేందుకు
# దరఖాస్తుల స్వీకరణ
### - జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూలై సూర్య మేజర్ న్యూస్**

2024 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు మైనారిటీ అభ్యర్థుల (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) నుండి ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం క్రింద దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (ఇంజనీరింగ్) లో 60 శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 60 శాతం మార్కులు కలిగి పి. హెచ్ డి. చేయాలనుకునేవారు మాత్రమే అర్హులని, అభ్యర్థులు స్ప్రింగ్ సీజన్ 2024 (జనవరి 1, 2024 నుండి జూలై 31, 2024) లో ఎంపిక చేయబడిన విదేశీ విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధృవపత్రాలతో ఆన్ లైన్ లో www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆగస్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆగస్టు 27వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆస్తి పంచివ్వాలని కొడుకు గొడవ
### - కొడుకును పారతో కొట్టి హత్య చేసిన తండ్రి - ఆస్తి తగాదాలే కారణం- బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్జలొద్దీన్



**బెల్లంపల్లి, జూలై 8, సూర్య మేజర్ న్యూస్:**

ఆస్తిని పంచి ఇవ్వాలని తండ్రితో కొడుకు గొడవ పడగా ఆవేశానికి గురైన తండ్రి కొడుకును పారతో తలపై మెడపై కొట్టి హత్య చేశాడు. ఈ సంఘటన సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామంలో జరిగింది. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. సంఘటనా స్థలాన్ని బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్జలొద్దీన్, తాళ్ళగురిజాల ఎస్సై జి.నరేష్ లు పరిశీలించారు. రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్జలొద్దీన్ కథనం ప్రకారం ఆకెనపల్లి గ్రామానికి చెందిన దేవ మారాలు-దేవ భీరక్క లకు ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు దేవ వినోద్ ,చిన్న కొడుకు దేవ వినీల్ లు ఉన్నారు. మారాలు పెద్ద కొడుకు దేవ వినోద్ (30) ఉన్న ఆస్తిని పంచి తనకు రావాల్సిన వాటా ఇవ్వాలని ఆస్తి పంపకాలు చేయాలని గత కొద్ది రోజులుగా తండ్రితో గొడవ పడుతున్నాడని సీ ఐ తెలిపారు. అదే క్రమంలో సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో వినోద్ తండ్రితో గొడవ పడ్డాడని సీ ఐ తెలిపాడు. తల్లి పెద్దమనుషులతో మాట్లాడుతామని సర్ది చెప్పిందని తెలిపారు. ఆతర్వాత పొలం పనికి వెళ్ళిన తండ్రి ఉదయం 10:30 గంటల ప్రాంతంలో ఇంటికి రాగా మంచం పై పడుకొని ఉన్న వినోద్ మరోసారి తండ్రిని విపరీతంగా బూతులు తిడుతూ ఆస్తి పంపకాలు చేయాలని తీవ్రంగా గొడవపడ్డాడని సీ ఐ తెలిపారు. ఇద్దరి మధ్య మాటా మాట పెరిగి పోవడంతో తండ్రి కొడుకును ఇంట్లో ఉన్న పారతో ఇష్టం వచ్చినట్లు మెడ పై, తల పై కొట్టాడని తెలిపారు. తీవ్ర రక్తస్రావంతో వినోద్ మంచం పైనే కుప్ప కూలి పడి పోయాడు. అప్పుడే ఇంటికి వచ్చిన తల్లి ,తమ్ముడు ఆందోళన కు గురయ్యారు. జరిగిన ఘటనను స్థానికులకు చెప్పారని గమనించిన గ్రామస్తులు వినోద్ ను బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీ ఐ స్పష్టం చేశారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది.

## వరద నీరుతో పెరుగుతున్న
# కడెం ప్రాజెక్టు నీటి మట్టం

**కడెం,జూలై 8, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగ గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. సోమవారం ప్రాజెక్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 7.603 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 680.100 అడుగులు,3.500 టీఎంసీలలో కొనసాగుతుంది. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 3819 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఖానాపూర్ నియోజకవర్గంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.



## మహిళల రక్షణే షీ టీం ప్రధాన లక్ష్యం
### - మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ఆసిఫాబాద్ జిల్లాలో షీ టీం ద్వారా విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో రెబ్బెన మండలంలోని అన్నపూర్ణ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కాగజ్నగర్ సబ్ డివిజన్లోని కాగజ్ నగర్ పట్టణంలో గల జెడ్ పి ఎస్ ఎస్ పెట్రోల్ పంప్ పక్కన గల హైస్కూల్లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జ్ ఎస్సై వెంకటేశ్వర్ మాట్లాడుతూ, మహిళలు హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని






సూచించారు. బాధితుల యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, వీలైనంత త్వరగా వారికి న్యాయం చేకూరితందుకు పోలీస్ శాఖ ప్రయత్నిస్తుందని తెలియజేశారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సిబ్బంది, షీ టీం డబ్ల్యు హెచ్సీ సి, రమాదేవి, డబ్ల్యు పి సి స్వప్న, సునీత, పిసి ఆనంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ అభిలాష అబినవ్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వ శాఖలలో కోర్టు కేసులకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే



వర్షకాలం నేపథ్యంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వర్షపు నీరు నిలువ ఉండే ప్రదేశాలు, డ్రైనేజీలలో యాంటీ లార్వా వృద్ధి చెందకుండా నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి మంగళ, శు క్రవారాలలో క్రమం తప్పకుండా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు ఫీవర్ సర్వేను నిర్వహించి రిపోర్టును అందజేయాలని సూచించారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీ.ఆర్ఓ భుజంగ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ భీమా యోజన పతకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**బోథ్, జులై 8,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం 2016 ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పతకాన్ని గతరాష్ట్ర ప్రభుత్వం 2020 నుండి 2023 వరకు ఎలాంటి పంటల భీమా పతకాన్ని అమలు చేయక రైతంగానికి నష్టం చేసిందని, పూర్తిగా అకాల వర్షాలు, వడగాండ్ల వానకి దెబ్బతిన్న పంటలకు ఎలాంటి పంట నష్ట పరిహారం రాలేక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తెలియజేయడం జరిగింది. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు అయినా తరువాత రైతులకు ఫసల్ భీమా (పంటల భీమా )యోజన పతకాన్ని ఈ ఖరీఫ్ సీజన్లో అమలు చేస్తామని హామీవ్వడంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో ప్రదానంగా పత్తి పంటను పండిస్తూ, ఇతరత్రా పంటలకి రైతుల వాటగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తామని గత కొన్ని రోజుల క్రితం 1500 కోట్ల రూపాయలని ఫసల్ భీమా యోజన క్రింద ఇన్సూరెన్స్ కంపెనీలకి చెల్లిస్తామని హామీచ్చినారు. కానీ ప్రస్తుతం ఖరీఫ్ లో రైతులు గత 30 రోజుల నుండి తమ తమ పంటపొలాల్లో వివిధ రకాలైన పంటలు వేసుకున్నారు కానీ రైతులు వేసుకునేటప్పుడే 45 రోజుల సమయాన్ని ఇచ్చేవారు. ప్రస్తుతం ప్రతి ఏడాది జులై 15 లేదా 17 వా తారిఖ్ లోపల పంటల భీమా పతకాన్ని అమలు చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పంటల భీమా పతకాన్ని ఎలాంటి నియమ నిబంధనాలు విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురి ఔతున్నారని, అలాగే రైతులను రా రాజుగా చూస్తామని హామీచ్చి, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న రైతులు శేఖర్ రెడ్డి. జంగు, మురళి, రాజేశ్వర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# జైనూర్ లో 37 మి.మీ. వర్షపాతం నమోదు



**జైనూర్ , జులై07 ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ జిల్లాలో జైనూర్ మండలం సోమవారం ఉదయం నుంచి సరాసరి 37 మి.మీ. వర్షపాతం నమోదైంది. అత్యధికంగా జైనూర్ 37, సిర్పూర్(యు) 37.2, లింగాపూర్ నమోదయింది.జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తోంది కమ్ముకొని భారీ వర్షం మొదలయింది. పల్లె పట్టణమంతా ఓ మోస్తరు వర్షం కురుస్తోంది భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# వైయస్సార్‌కు ఘన నివాళులు

## - బోథ్ యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్



**నేరడిగొండ,జులై 8, సూర్య మేజర్ న్యూస్.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజు రెడ్డి ,ఏ ప్రఫుల్ చందర్ రెడ్డి ,పోతారెడ్డి, మౌలానా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

## విశిష్ట ప్రతిభ పురస్కారం అందుకున్న జిల్లా వాసి

**నిర్మల్ జులై 8, సూర్య మేజర్ న్యూస్**



హైదరాబాద్ లోని శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ విశిష్ట ప్రతిభ పురస్కారాన్ని నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి తోడిశెట్టి ఎ ం ఎ ు శ ్వ ం అందుకున్నారు.రెండు రాష్ట్రాల నుండి సుమారు 400 మందికి పైగా ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒక్కరే ఎంపిక కావడంతో జిల్లా వాసులు, కవులు, కళాకారులు ఆయనను అభినందించారు.

## మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన డిడబ్ల్యూఒ

**నిర్మల్ జులై 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ లో గల శాంతినికేతన్ మానసిక దివ్యాంగుల పాఠశాలను సోమవారం డిడబ్ల్యూఒ నాగమణి సందర్శించారు.పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న సంస్థ డైరెక్టర్ చిన్నయ్యను అభినందించారు.



# పరుగు పందెంలో మెరిసిన విద్యార్థి




**తిర్యాణి ,జులై07 ,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలం రాళ్ల కన్న పెల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న.మాడావి ఆఖిల్ హైదరాబాద్ హకీంపేట్ లో జరిగిన పరుగు పందెం పోటీలలో, ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. దీంతో అతని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, కోచ్ విద్యాసాగర్, పీడీలు శ్రీనివాస్, సుభాష్,లు మండల ప్రజలు అఖిల్ ను అభినందించారు.

# గాయకురాలు అంజలీని సన్మానించిన ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు

**ముధోల్, జులై08,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని కుమారి అంజలీ గడ్పాలే మహారాష్ట్రలోని మరాఠీ ఛానెల్ స్టార్ ప్రవాహలో మీ



హెూనార్ సూపర్ స్టార్ చోటే ఉస్తాద్ సీజన్-3 కి ఎంపికై సంగీతంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ సందర్భంగా ముధోల్ మండల గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు చాతరాజు దుర్గాప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి గాయకురాలు అంజలీ, తండ్రి బింబిసార్ ను శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముధోల్ కు చెందిన అంజలీ స్టార్ ప్రవాహ ఛానెల్ కార్యక్రమానికి ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. సంగీతంలో తల్లిదండ్రులే తొలి గురువులుగా ఓనమాలు నేర్చుకొని వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇస్తోందని అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సంగీతంలో రాణిస్తూ ముధోల్ కు మంచి పేరు తీసుకవస్తున్నారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ చిన్నప్పటి మనకు ఇష్టమైన రంగంలో క్రమశిక్షణతో రాణిస్తే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు. అంజలీ సంగీతంలో అద్భుతంగా రాణిస్తు తన ప్రతిభను చాటుతోందని అన్నారు. అంజలీ ఇంకా ఇలాంటి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించి ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. భారత దేశంలో ఉత్తమ గాయనిగా ఎదగాలని, సినిమాల్లో రాణించాలని కోరుకున్నారు. రాబోయే రోజుల్లో గానకోకిల లతా మంగేష్కర్, ఆశా భోస్లే వంటి ప్రముఖ గాయకుల సరసన చేరాలని ఆకాంక్షించారు.

# రైతు గోస పట్టదా... ఓ రైతు ఆవేదన

**సారంగాపూర్ జూలై 8 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్. లక్షలు పెట్టుబడి పెట్టి పంట అకాల వర్షంతో దెబ్బతింటే ఆ రైతు ఎంత నష్టం జరుగుతుందో రైతులకు తెలుసు ఆదివారం కురిసిన భారీ వర్షానికి సారంగపూర్ మండలంలోని చించోలి యం గ్రామం శివారులో అబ్బాడి రైతు రెండు ఎకరాల్లో సోయాబీన్ పంట వేశారు. చించోలి వంతెన దిగువన లోతట్టు ప్రాంతం అవడంతో వర్షపు నీరు వచ్చి చేరుతోంది నీరు తుము ద్వారా వెళ్ళాలి కానీ చిన్న పైప్ లైన్ ఉండడంతో నీరు వెళ్ళడం లేదని దీంతో పంట నష్టం జరిగింది గతంలో ఎన్నోసార్లు రోడ్డు కొట్టుకుపోయిన ఆర్ అండ్ బి అధికరులు చిన్న పైప్ లైన్ వేసి మరమ్మతులు చేశారు. కానీ ఎలాంటి ప్రయోజనం లేకుండానే పోయింది. నీరు దిగువా ప్రాంతానికి పోయి వాగులో కలిసే విధంగా పెద్ద పైప్లైన్ వేసి రోడ్డును ఎత్తుగా నిర్మించాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సూర్య

మంగళవారం 09 జులై 2024

## ప్రజల గుండెల్లో పదిలంగా నిలిచిన మహానేత వైఎస్ఆర్ - ఘనంగా వైయస్ఆర్ 75వ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, జులై 8, సూర్య మేజర్ న్యూస్.**
అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసి చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదవాడి గుండె చప్పుడయ్యాడని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ అన్నారు. సోమవారం మందమర్రి పట్టణంలోని బి టైప్ 1 క్వార్టర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి వైయస్ఆర్ 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొతుకు సుదర్శన్ మాట్లాడుతూ వైఎస్సార్ ను ఆదర్శంగా తీసుకుని చాల రాష్ట్రాలు అప్పటి పథకాలను అమలు చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీ నాయకులను, కార్యకర్తలను ఒక తాటి మీదకు తీసుకొచ్చి, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంతో పాటు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు దోహదపడ్డారని గుర్తు చేశారు. ఆయన హయాంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఎవరికి వీలైనంత వారికి రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం పెట్టడంతో పాటు, ప్రమాదంలో గాయపడిన వారిని, అనారోగ్య బారిన పడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు 108 అంబులెన్స్, ఇల్లు కట్టుకోలేని బీద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందేలా ఆరోగ్యశ్రీ కార్డు, పేద విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఫీజ్ రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో మహత్తర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సమర్థవంతంగా అమలు చేశారని కొనియాడారు. అటువంటి మహానేత నేడు లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలన్నీ అందరికీ అందుతాయని, వైయస్ఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడలి (గుడ్ల) శ్రీనివాస్, జమాల్పూరి నర్సోజి, ఆవుల సాయికృష్ణ, ఏనుగుల బీరయ్య, శంకరయ్య, ముడారపు శేఖర్, సునార్కర్ రాంబాబు, జంగంపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా
## ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయుత

**రామకృష్ణాపూర్, జులై 08, సూర్య మేజర్ న్యూస్**
రామకృష్ణాపూర్ పట్టణంలోని విద్యానగర్ కి చెందిన లకుమల్ల నవీన్ పుట్టుకతోనే ఒక వికలాంగుడు. చిన్నతనంలో పోలియో వచ్చి ఎడమ కన్ను,ఎడమ చేయి,ఎడమ కాలు దెబ్బతిన్నాయి. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన నవీన్ వాళ్ళ అమ్మమ్మతో నివసిస్తున్నాడు వీరి ఇల్లు పూర్తిగా శిధిలావస్థలో ఉంది. ఒక దాత సాయంతో ఒక చిన్న రూము కట్టుకున్నాడు. మరొక దాత ఇంటి ముందర రేకులు కొనిచ్చాడు. ఇతను ఆ రేకులు వేసుకోవడానికి అవసరమైన ఇనుప పైపులు, సిమెంట్ పోల్స్ కొరకు మా సంస్థను సంప్రదించడం జరిగింది.మేము అక్కడికి వెళ్లి ఆ వ్యక్తిని కలిసి మా ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ (ఆక్ట్) ద్వారా రూ10,000/- పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మీయ చారిటబుల్ సభ్యులు మాట్లాడుతూ..ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆతనికి పెద్ద మనసుతో సహాయం చేయాలని మా సంస్థ ద్వారా కోరడం జరుగుతున్న తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు భూమేష్,కోశాధికారి సురేష్,సభ్యులు సుభాష్,మల్లేష్ ,రమేష్,కె.సంపత్ ,మహేందర్, బి.సంపత్ మరియు కొండ కుమార్ పాల్గొన్నారు.



## గుట్కా పట్టివేత

**కెరమెరి, జులై 08,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రానికి చెందిన వసకే ప్రకాష్, అనే వ్యక్తి వద్ద సోమవారం ప్రభుత్వం నిషేధించిన గుట్కా అమ్ముతున్నాడానే సమాచారం మేరకు అతనికి చెందిన షాప్ పైన రైడ్ చేయగా 10,960/- రూపాయల విలువ గల నిషేధిత గుట్కా లభించగా గుట్కాను సీజ్ చేసి అతని మీద, అతనికి గుట్కా అమ్మిన హస్సన్ చౌస్ మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌కి నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలి

### - కే.రాజన్న ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి
### -రెగ్యులరైజ్ చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో ధర్నా

**నిర్మల్ ,జులై 08, సూర్య మేజర్ న్యూస్**
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు కనీస వేతనాలు నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ విద్యాలయాల నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్మల్ కలెక్టర్ ఆఫీసు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రము అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 470 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సుమారుగా 5000 మంది నాన్ టీచింగ్ వర్కర్స్ , విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం 12 గంటలు శ్రమదోపిడి గురవుతూ అహర్నిశలు కష్టం చేస్తున్నా , వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత హామీలను అమలు చేయకుండా బుట్టదాఖలు చేస్తున్నాయి అని అన్నారు. కేజీబీవి లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కి బేసిక్ పేని నిర్ణయించి జీతాలు చెల్లించాలని అన్నారు. కేజీబీవి లలో రిటైర్మెంట్ అవుతున్న మహిళా కార్మికులకు పదవీ విరమణ పారితోషికాల కింద 10,లక్షల రూపాయలు అందించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా గత ప్రభుత్వాలు కార్మికులకు ఆర్థికంగా ఎంతో నష్టం జరిగిందని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా ఎన్నికలలో హామీ ఇచ్చిందని, ఈ హామీని అమలు చేయాలని కోరారు.కేజీబీవి నాన్ టీచింగ్ సిబ్బందికి ఇ పి ఎఫ్ , మరియు ఇఎస్ ఐ వంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలన్నారు, కేజీబివి లలో ఖాళీగా ఉన్న క్రింది స్థాయి పోస్టులను నింపి వర్కర్లపై పని భారాన్ని తగ్గించాలన్నారు.అలాగే ఎ ఎన్ ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించి, సెకండ్ ఏ ఎన్ ఏం పోస్టులను ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీప్రకారం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు, ఈలిసమస్యల పరిష్కా రించాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న ,పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధానకార్యదర్శి కె లక్ష్మి ,కేజీబీవీ జిల్లా అధ్యక్షురాలు రూప ,జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత ,సహాయ కార్యదర్శి పార్వతి ,ఉపాధ్యక్షురాలు విజయ శోభ ,రాజలక్ష్మి ,అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తా - ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



**భైంసా,జులై 08,సూర్య మేజర్ న్యూస్**
కేంద్ర ప్రభుత్వ నిధులతో ముథోల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. సోమవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బీజేపీ ఆధ్వర్యంలో ఓటరు మహాశయులకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు, రైల్వే లైన్, ఉపాధి హామీలోల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిర్మల్ జిల్లాలోని ముథోల్, నిర్మల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో బీజేపీకి అత్యధిక మెజార్టీ రావడం జరిగిందని, కార్యకర్తలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. మండుటెండల్లో సైతం పని చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే రామారావు పటేల్తో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తమ ధ్యేయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ కట్టబెట్టి తన ప్రతిష్టను మరింత పెంచేలా చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. వచ్చే సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాల్టీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ముథోల్ నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో ఇండ్ల నిర్మాణానికి నిధులు తెస్తానన్నారు. ఈ సందర్భంగా బాసరకు చెందిన నాయకులు నిర్మల్ జిల్లాను వ్యాసపురి జిల్లాగా మార్చాలని కోరారు. నియోజకవర్గ స్థాయి సమావేశానికి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎంపీని సన్మానించారు. ఇందులో బీజేపీ జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బీ. గంగాధర్, నాయకులు బోయిడి విఠల్, మాజీ ఎంపీపీ రజాక్, సోలాంకీ భీంరావు, సొంటీ రమేష్, పట్టణ అధ్యక్షులు మల్లేష్, కౌన్సిలర్లు తోట విజయ్, గాలి రవికుమార్, దిలీప్, మహిళా మోర్చా మండల అధ్యక్షులు సుష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**బెల్లంపల్లి టౌన్, జులై 8 సూర్య మేజర్ న్యూస్**
బెల్లంపల్లి గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే ఆదేశానుసారం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి దివంగత మాజీ ముఖ్యమంత్రి 75వ జయంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, కేకు కట్ చేసిన టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు మరియు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ అనేక సంక్షేమ పథకాలు పెట్టి పేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గుర్తు చేస్తూ వైఎస్ఆర్ ఆశలను ముందుకు తీసుకుపోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి, సెల్ నాయకులు మల్లారపు చిన్న రాజం, టిపిసిసి రాష్ట్ర ఓబిసి సెల్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు రొడ్డ శారద, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బండి రాము, టౌన్ వైస్ ప్రెసిడెంట్ లంకల శ్రీనివాస్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు నేత అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

వెంటనే మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కు సమాచారం అందించగా, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ వెంటనే రామకృష్ణాపూర్ కు చేరుకొని, పట్టుబడ్డ వ్యక్తిని విచారించారు. విచారణలో అతను మావోయిస్టు పార్టీకి చెందిన మహమ్మద్ హుస్సేన్(70), అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ మావోయిస్టునని, తండ్రి పేరు అంకూస్ అని ప్రస్తుతం జమ్మికుంట లోని పద్మశాలి వాడలో నివసిస్తానని తెలిపాడన్నారు. ఈ మేరకు అనంతరం పంచనామ నిర్వహించి, అతని బ్యాగులో ఉన్న మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్లు, వాల్ పోస్టర్లు, కరపత్రాలు, అతని వద్ద ఉన్న మొబైల్ ఫోను అతని వద్ద నుండి సీజ్ చేసి, కస్టడిలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. హుస్సేన్ కు సుదీర్ఘకాలం మావోయిస్టులతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయన్నారు. జమ్మికుంటకు చెందిన మహమ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ 1978 నుంచి 1981 వరకు సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే 2 గనిలో జనరల్ మజ్దూర్ గా పనిచేసి, మావోయిస్టు భావజాలానికి ఆకర్షితుడై, సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి, మావోయిస్టు పార్టీల చేరి, వివిధ హోదాలో పని చేస్తూ, మావోయిస్టు పార్టీ ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్ గా ఎదిగాడు. హుస్సేన్ సికాస వ్యవస్థాపక సభ్యుడిగా, సికాస సిఓ గా పనిచేశాడు. ఆ కాలంలో హుస్సేన్ పై వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 28 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇతను గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి, వచ్చాడు. చివరిసారిగా 2009లో జార?ండ్ రాష్ట్రంలో బొకారో జిల్లాలో అరెస్టయి 2013 వరకు జైలు జీవితం గడిపి,బయటకు వచ్చాడు. హుస్సేన్ కు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు చంద్రన్న, బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లు డబ్బులు పంపించి, కోల్ బెల్ట్ ఏరియాలో సికాస పునర్ నిర్మాణానికి కృషి చేయాల్సిందిగా ఆదేశించారు. అందులో భాగంగా 2020 సంవత్సరం నవంబర్లో క్యాతనపల్లి గ్రామానికి చెందిన గురజాల రవీందర్ ఇంటిలో సిసి మెంబర్లు అయిన వారణాసి సుబ్రహ్మణ్యం, వారణాసి విజయలక్ష్మి, మరికొంతమందితో సమావేశమైయ్యారు. ఆ సమావేశంలోని తీర్మానాలకు అనుగుణంగా మహమ్మద్ హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈ కేసులో హుస్సేన్ పై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిగా ఉన్నాడు.

### యంగ్ అచీవర్ ఇన్ ఐ కేర్ అవార్డు కైవసం

# చేసుకున్న దేగాం గ్రామవాసి

**భైంసా,జూలై 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన కోనేగారి శేఖర్ 6 జూలై 2024న పంజాబ్ లోని లుధియానా (సిఎంసి)క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ లో నిర్వహించిన 18వ వార్షిక కాన్ఫరెన్స్ సందర్భంగా కంటి రంగంలో చేస్తున్న నిరంతర సేవలకు,సాధించిన విజయాలను గుర్తుగా విజన్ 2020 ఇంటర్నేషనల్ ఆర్గనైజషన్ వారు ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్యూట్లో కోనేగారి శేఖర్ గత 15 సంవత్సరాల నుండి ఆవిరమంగా నేత్ర రంగంలో చేస్తున్న నిరంతర సేవాలకు గాను "యంగ్ అచీవర్ ఇన్ ఐ కేర్ అవార్డ్2024"కు ఎంపిక చేసి ఒక మెమెంటో మరియు సర్టిఫికేట్ తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విజన్ 2020 ఆర్గనైజేషన్ భారతదేశ చైర్మన్ శేఖర్ సాధించిన విజయాలను అభినందించారు.అలాగే ఆయన మాట్లాడుతూ యువ సాధకులు అన్ని మాయాజాలంతో పుట్టరని,అది వారి ప్రయత్నం,శ్రమ ఆలోచనలు మరియు విశ్వాసం యొక్క ఫలితం వారిని విజయవంతం చేస్తుంది అని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్య నిపుణులు మరియు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.




## చదువుల తల్లికి ఉపాధ్యాయుల కొరత

**ఖానాపూర్ టౌన్ జులై 8 సూర్య మేజర్ న్యూస్**




నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల మొన్న విడుదలైన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఫలితాలలో రాష్ట్రంలో రెండవ స్థానం, జిల్లాలో మొదటి స్థానం సాధించింది. అలాగే బాసర త్రిబుల్ ఐటీ లో ఏడుగురు విద్యార్థులు ఈ పాఠశాల నుండి సీట్లు సాధించినారు. జిల్లాలోనే



అత్యధికంగా 750 మంది విద్యార్థులు గల పాఠశాల ఇదే. ఇంతటి ఘనత కలిగిన ఈ పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత చాలా ఉంది. 6 నుండి 10వ తరగతి వరకు 14 సెక్షన్లు కలవు. 14 సెక్షన్లకు కేవలం ఏడుగురు రెగ్యులర్ టీచర్లు, ఒక రెగ్యులర్ పిడి ఉన్నారు. గత నెలలో పిజిహెచ్ఎం నరేందర్ రెడ్డి రిటైర్డ్ అయినారు. ఈయన



స్థానంలో ఇన్చార్జి హెచ్ఎం గా ఇంగ్లీష్ బోధించే బోనగిరి నరేందర్ కొనసాగుతున్నారు. ఈయన ఇంచార్జ్ హెచ్ఎం గా బాధ్యతలు చేపట్టడంతో ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధనపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటు స్కూలు వ్యవహారాలు చూస్తూ, అటు ఇంగ్లీష్ బోధించడం గగనకుసుమమే అవుతుంది. ఉపాధ్యాయుల కొరత ను అధిగమించడానికి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ గ్రామస్తుల సహకారంతో, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో కొంతమంది విద్యా వాలంటీర్ల ను ఏర్పాటు చేయించింది. విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచేటట్లు ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం సహకారం అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పాఠశాలకు అవసరమైనంత మంది ఉపాధ్యాయులను సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# గంజాయి అమ్మిన వ్యక్తి అరెస్ట్

**బెల్లంపల్లి టౌన్, జులై 8 సూర్య మేజర న్యూస్**

బెల్లంపల్లిలో ఇటీవల గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన గంగాధర్క గంజాయి అమ్మిన మహారాష్ట్రకు చెందిన విశ్వదేవ్ మిస్రిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. విశ్వదేవ్ వద్ద వద్ద 58 గ్రాముల గంజాయి, 2 సెల్ ఫోనులను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ వివరించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా గంజాయి అమ్మిన ఉన్న రవాణా చేసిన వారి వివరాలు తెలిసినవారు తమకు తెలపాలని మాదక ద్రవ్యాలను ఎవరు అమ్మిన కొన్న చట్టపరంగా చర్యలు తప్పవని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏజీపీగా ఎన్నికైన వేల్పుల సత్యంకు ఘన సన్మానం



**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

అణగారిన వర్గాలకు అండగా ఉండాలని, పేదలకు న్యాయం జరిగేలా చూడాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు రాజు సూచించారు. సోమవారం మండలంలోని బలరావు పేటకు చెందిన వేల్పుల సత్యం ఏజీపీగా ఎన్నికైన సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురునానక్ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రోజు కూలీ పని చేసుకునే నీరుపేద కుటుంబంలో పుట్టి, తన తల్లి (వేల్పుల భూమవ్వ) ప్రోద్భలంతో కష్టపడి చదివి మారుమూల గ్రామం బలరావ్ పేట నుండి ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ బీ పూర్తి చేసుకున్నాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా ఉస్మానియా యూనివర్సిటీలో పాల్గొన్నాడన్నారు. లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఏజీపీగా ఎన్నికవడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ ముత్తె సత్తన్న ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అవునూరి లచ్చన్న, మండల ప్రధాన కార్యదర్శి బైరం రవి, మాజీ మండల అధ్యక్షుడు దొంత నర్సయ్య, అసాది పురుషోత్తం, గుత్తికొండ శ్రీధర్, గరిసే రవీందర్, గోల్కొండ సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు చొప్పదండి రమేష్, బైరం లింగన్న, అలుగునూరి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు కల్లేపల్లి విక్రమ్, చుంచు రమేష్, కుడెల్లి రాజయ్య, మామిడి సందీప్, దర్శనాల నవీన్, చాతరాజు రాజేష్, లింగంపల్లి సుధాకర్, వేల్పుల సాగర్, అయిల్ల సోను, బోనగిరి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జులై 8, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు అవసరమైనపుడు పోలీసు స్పందనపైనే ప్రదానంగా దృష్టసారిస్తానని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు, సోమవారం స్థానిక పోలీసు కార్యాలయములో ఎస్పీ స్వయంగా ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారిని అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేయటం జరిగింది, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులకు ప్రజలకు మధ్య సంబంధాలు మెరుగుపరుస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజాదివస్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చినా , గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రవాణా చేస్తున్నా , వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలి లేదా జిల్లా వాట్సప్ నెం. 8712659599 కు సమాచారం తెలియజేయాలని కోరారు.





సూర్య

మంగళవారం 09 జులై 2024

# సింగరేణికి వెన్ను దన్నుగా నిలవాలి

**మందమర్రి టౌన్, జులై 8, సూర్య మేజర్ న్యూస్.**

135 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి ఉనికే లేకుండా చేయాలనుకునే ప్రభుత్వం కుట్రలు తిప్పి కొట్టేందుకు, సింగరేణికి వెన్ను దన్నుగా కోల్ బెల్ట్ ప్రాంత కార్మికులు, కార్మిక సంఘాలు, నిరుద్యోగ యువకులు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. 10 వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం ప్రక్రియపై మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో రెవల్యూషన్ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులతో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం



నిర్వహించి పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్త పరుస్తూ సింగరేణి మనుగడ ఉంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని, అటువంటి సింగరేణిని కాపాడుకోవాలని ముక్త కంఠంతో తెలిపారు. దశాబ్దన్నర కాలంగా కోల్ బెల్ట్ పరిస్థితి దినదిన గండంగా మారిందని, పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం ఈ ప్రాంత మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రాంతం నుండి చాలమంది నాయకులుగా ఎదిగినప్పటికి ఇక్కడి నిరుద్యోగ యువత సమస్య మాత్రం తీర్చలేదని ఆరోపించారు. సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలు సింగరేణికే ఇవ్వాలని ప్రచారం కోసం పత్రిక ప్రకటనలు చేయడమే తప్ప, సింగరేణి కోసం పోరాటం చేసేందుకు పాలకులు ముందుకు రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. బొగ్గు బ్లాక్ ల ప్రైవేటుకరణను జటిలమైన సమస్యగా చూడాలని, సకల జనుల సమ్మె స్ఫూర్తితో, భవిష్యత్ తరాల కోసం, సింగరేణి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు హనుమాండ్ల రమెందర్ అధ్యక్షత వహించగా, ఎండి మునీర్, పోతుల పరంధామ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు మిర్యాల రాజిరెడ్డి, ఓ రాజశేఖర్, నాగరాజు గోపాల్, అల్లి రాజేందర్, ఏ సారయ్య, కొమరయ్య, జి సంపత్, ఏ రవికుమార్, దుర్గం మల్లేష్, ఎండి జాఫర్, జి అంజయ్య, జైపాల్ సింగ్, జి రమేష్, రామయ్య, రామగిరి రామస్వామి, శంకర్రావు, శ్రీనివాస్, శివ, మల్లేష్, మహేందర్, గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలోని కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, రెవల్యూషన్ యూత్ సభ్యులు అనిల్ భగత్, అక్బర్, మంథని రాజశేఖర్, శ్రీనాథ్, నోముల కృష్ణ, జాఫర్ మర్రి దీపక్, రమాకాంత్, స్వామి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో నూతన బొగ్గు గనులు సింగరేణికే వచ్చే విధంగా కృషి - కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**మందమర్రి టౌన్, జులై 8, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి పరిశ్రమకు నూతన బొగ్గు గనులు వేలంపాటలో సింగరేణికే వచ్చే విధంగా కృషి చేస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని కోరుతూ బిఎంఎస్, ఏఐటియుసి, ఐఎన్టీయూసీ నాయకులు సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. మూసివేసిన బొగ్గు గనులను తెరిపించి, బొగ్గు పరిశ్రమలలో భూగర్భ గనులతో వాతావరణ కాలుష్యం లేకుండా, మానవాళికి నష్టం జరగకుండా, బొగ్గును ఉత్పత్తి చేయాలని, భూగర్భంలో గనుల ద్వారానే దేశానికి శ్రేయస్కారమైన వాతావరణమని మంత్రి తెలిపారన్నారు. పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికుల పెన్షన్ విధానంలో సమూలమైన మార్పులకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సింగరేణి అంశాలను చర్చించుటకు సింగరేణి పరిశ్రమలోని కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరుపుతామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నుండి మండ రమాకాంత్, పులి రాజారెడ్డి, ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ నాయకులు బి జనక్ ప్రసాద్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలతో మా సింగరేణి సంస్థను కాపాడుకుంటాం - బొగ్గు గనుల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు

**మందమర్రి టౌన్, జులై 8, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఉద్యమాలతో మా సింగరేణి సంస్థను కాపడుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జులై 8 నుండి 13 వ తారీఖు వరకు, సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలను నిర్వహించాలని ఏఐటీయూసీ పిలుపుమేరకు సోమవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహార దీక్ష



శిబిరానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలో కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్, కేకే ఓసిపి, సివిల్ విభాగం, ఎస్ అండ్ పిసి, ఏరియా స్టోర్స్ కు చెందిన యూనియన్ నాయకులు, కార్యకర్తలు సుమారు 70 మంది దీక్షలో పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 41 వేల ఉద్యోగులు ఉన్న సంస్థను కాదని, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ కు కేటాయిస్తే తామేం చేయాలంటూ మండిపడ్డారు. బొగ్గు గనుల ప్రైవేటుకు ఇచ్చి ఉన్న గనులు మూతపడ్డాక మా ఉద్యోగాలకు భరోసా ఏదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రలో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులు, రాష్ట్ర ప్రజలపై ఉందని అన్నారు. సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరమైతే రాష్ట్ర ప్రజలు అందరూ రాబోయే రోజుల్లో కూలీలుగా మారే రోజులు వస్తాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి, సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, లేనిపక్షంలో కర్మికలోకం కన్నెర్ర చేసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, డి మనోహర్, మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, నాయకులు పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, బానోతు నాగేశ్వర్ నాయక్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటిన అనుభవ వైద్యుల సమాఖ్య సంఘం

**మందమర్రి టౌన్, జులై 8, సూర్య మేజర్ న్యూస్.**

అందరు సంపాదిస్తుంటారు, కానీ పదిమందికి సాయపడే గుణం కొంత మందికే ఉంటుంది. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన నిరుపేద చిన్నారులకు అనుభవ వైద్యుల సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసి వారి దాతృత్వం చాటుకున్నారు. మందమర్రి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల సమీపంలో తల్లి దండ్రులను కోల్పోయి ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. సోమవారం చిన్నారులు నివసిస్తున్న ఇంటికి వెళ్లి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సేకరించిన పదివేల రూపాయల నగదును చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కాదాసు శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోన గోవర్ధన్, సిహెచ్ పోశం, ఏ లక్ష్మణ్, సీనియర్ వైద్యులు జనార్ధన్, అడ్డూరు సాంబమూర్తి, మతిని ఖాన్, రామంచి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నా కాంగ్రెస్ శ్రేణులు



**రామకృష్ణాపూర్, జులై 08, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ముందుగా వైఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గత 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా 1600 వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మరల 2009 లో ఒంటరిగా పోటీ చేసి ప్రభుత్వాన్ని తెచ్చినా ఘనత వైఎస్ఆర్ దే అని అట్టి పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకొన్న అంశాలను ముఖ్యమంత్రి కాగానే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, పేదలకు కుటుంబలకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం ,అలాగే కార్పొరేట్ విద్య చదవ లేని పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ (స్కాలర్షిప్) ద్వారా ఉచిత విద్యను అందించరాని అలాగే పేదలకు ఉపాది హామీ పని కల్పిస్తూ,రేషన్ కార్డులు, పించన్లు, జీవన ఉపాధి కొరకు ఎస్ సి, ఎస్ టి, బిసి వర్గాలకు ప్రభుత్వ నుండి కార్పొరేషన్ ద్వారా రాయితీలు అందించిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గోపు రాజం, పలిగిరి కనకరాజు, కనకం వెంకటేశ్వర్లు, బింగి శివ కిరణ్, ఎర్రబెల్లి రాజేష్ అఫ్జల్ లాడెన్, మారపల్లి రాజయ్య,బుడిగా శ్రీనివాస్, పల్లె దినేష్, మల్లేష్, ముత్తయ్య, మహిళ నాయకురాల్లు శారద, దీపా, కమల తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలి

**నిర్మల్ జులై 8, సూర్య మేజర్ న్యూస్**

గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ ఓబీసీ బీజేపీ మోర్చా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆనంద్ గౌడ్ ను హైదరాబాద్ లో మోకు దెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోకు దెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, సిద్ధిరాములు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**నిర్మల్ జులై 8, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ లోని సచివాలయంలో సోమవారం నిర్మల్ జిల్లా దివ్యాంగుల సంఘం తరపున తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్క ఛాంబర్లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించేందుకు వెళ్ళగా అక్కడే ఉన్న ఖానాపూర్ వెడ్మా బొజ్జుకు తమ బాధను విన్నవించారు. రాష్ట్ర వికలాంగుల అధ్యక్షుడు సాయన్న, సురేందర్, జిల్లా అధ్యక్షుడు క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

